సూర్య
18వ వసంతంలోకి
అన్నమయ్య
గురువారం 27 మార్చి 2025 : పేజీలు 8

## దళితుల ప్రయోజనాలు కాపాడాలని కేంద్రమంత్రికి వినతి



**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్:** ఉమ్మడి కడప జిల్లా సమతా సైనిక్ దల్ అధ్యక్షులు చౌడవరం సుబ్బ నరసయ్య ఈరోజు ఢిల్లీలో రిపబ్లిక్ ఇన్ పార్టీ ఆఫ్ ఇండియా పార్టీ అధ్యక్షులు కేంద్ర మంత్రి రామదాసు అత్వాలేని మర్యాద పూర్వకంగా న్యూఢిల్లీలోని ఆయన బంగ్లాలో రిపబ్లిక్ పార్టీ పబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ వెంకటస్వామి , కర్ణాటక స్టేట్ జనరల్ సెక్రెటరీ జిసి వెంకటరమణ అప్పతో కలిసి, ఆయన మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా దళితులు యొక్క స్థితి మారలేదని దళితుల యొక్క సమస్యలను తీర్చే నాయకుడు లేడని దళితులను వాపోతున్నారు, ఎన్ని రాజకీయ పార్టీలు వచ్చినా కూడా సముచిత న్యాయం జరగలేదని మంత్రిని కలసి వినతి పత్రం సమర్పించడం జరిగినదని చోడవరం సుబ్బు నరసయ్య సమత సైనిక దళ్ ఉమ్మడి కడప జిల్లా అధ్యక్షులు తెలిపారు.

## సీఎం యాప్‌లో పంట నమోదు చేసుకోండి

**రామాపురం మేజర్ న్యూస్ :** కందిపంట సాగు చేసుకున్న రైతులు కందులను ప్రభుత్వ ఏర్పాటుచేసిన విక్రయ కేంద్రాలలో విక్రయించాలంటే సీఎం యాప్‌లో పంట నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి చంద్ర నాయక్ రైతులకు సూచించారు మండలంలోని బండపల్లి పంచాయతీ వెంకట్ రెడ్డి గారి పల్లె బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమానికి హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కందులు విక్రయించు రైతులు సీఎం యాప్ లో నమోదు చేసుకొని ఉంటే రాయచోటి మార్కెట్ కమిటీ యాడ్లో ఏర్పాటు చేసిన కందులు కొనుగోలు కేంద్రంలో క్వింటాల్ కు7500 కనీసమద్దతు ధర గా కొనుగోలు చేస్తారని రైతులు సూచించారు నూతన వ్యవసాయ పద్ధతులు భాగంగా తెలియజేయడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ యాప్‌లను ప్రవేశ పెట్టాయని భూమికి సంబంధించి విశిష్ట సంఖ్య గల ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకొని భవిష్యత్తులో ప్రభుత్వాలు అందించే పథకాలు పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ పంటల బీమా పంట నష్టం వ్యవసాయ అనుబంధ సంస్థలు అందించే పథకాలకు అర్హత పొందగలరు ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి వ్యవసాయ సహాయ సంచాలకులు జయరాణి మండల వ్యవసాయ అధికారి వై నాగమణి బండపల్లి రైతు సేవ కేంద్రం సహాయకులు మంజుల ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు

# తగ్గేదేలే... ఒక్కొక్కరికి పాతిక




-కుటుంబాల పేరుతో భూదోపిడి,,,,



-మద్దతు ప్రకటిస్తున్న నాయకులు,,,,
-వైసిపి అధికారంలో ఉంటే ఒకరి పెత్తనం,,
-టిడిపి అధికారంలో ఉంటే మరొకరి పెత్తనం,,,
-నువ్వు కబ్జాలే ప్రధాన ధ్యేయం,,,
-విచ్చలవిడిగా రికార్డుల ట్యాంపరింగ్
-గత తహసిల్దార్ లే 'కీ'లక పాత్ర,,,,
- ఓబుళవారిపల్లిలో ప్రభుత్వ భూమి మాయం

ప్రభుత్వ భూములు వారి సొంత అబ్బడి సొత్తులా కొందరు భూ కబ్జాదారులు దోచుకు తింటున్నారు. అవినీతి అధికారులను అడ్డం పెట్టుకొని వారికి డబ్బును ఆశగా చూపి, నిబంధనలకు విరుద్ధంగా రికార్డులనే మార్చి వేసి రెవిన్యూ రికార్డుల చరిత్రను మిగతా 2లో

-మెప్మా సిఓ, సీఎంఎం అబ్బాస్ అలీ ఖాన్‌పై చర్యలు తీసుకోవాలి
-సీలు, స్టాంపు వేస్తే వెయ్యి ఇవ్వాల్సిందే
-ప్రభుత్వ సంక్షేమ నిధులు స్వాహా -అడిటర్లు కూడా అబ్బాస్‌కు వత్తాసు
-గత టిడిపి హాయాంలో పసుపు కుంకుమ నిధులు స్వాహా
-సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి విశ్వనాథ డిమాండ్

# అవినీతి అడ్డా మెప్మా కార్యాలయం

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** రాయచోటి పట్టణ మోప్మా కార్యాలయం అవినీతి అడ్డాగా మరిందని చెప్పవచ్చును. ఈ కార్యాలయంలో సిఎంఎంగా పని చేస్తున్న అబ్బాస్ అలీఖాన్ ప్రభుత్వ సంక్షేమ నిధులు, పట్టణ సమాఖ్య పొదుపులు కోట్లలో స్వాహా చేశారని అతనిపై చర్యలు తీసుకోవాలని సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ అన్నమయ్య జిల్లా కార్యదర్శి మావులూరి విశ్వనాథ డిమాండ్ చేశారు. బుధవారం విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిటీ మిషన్ మేనేజర్ అబ్బాస్ అలీ మిగతా 2లో






## అన్నమాచార్యుల గడ్డపై ఉండడం అదృష్టం

-అన్నమాచార్యుల కీర్తిని ప్రపంచానికి చాటిచెప్తాం
-తాళ్లపాక అభివృద్ధి దిశగా నడిపిస్తాం,,,
-రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** అన్నమాచార్యుల నడయాడిన గడ్డపై ఉండడం అదృష్టంగా భావిస్తున్నామని, పద కవితా పితామహుడు శ్రీ తాళ్లపాక అన్నమాచార్యుల కీర్తిని ప్రపంచానికి చాటిచెబుదామని మిగతా 2లో





## రైతులకు మామిడి తోటల సస్యరక్షణపై అవగాహన సదస్సు

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు మండలంలో మామిడి తోట సస్యరక్షణపై రైతులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని అనంతరాజుపేట ఉద్యాన కళాశాల లో నిర్వహించారు. ఈ సందర్భంగా కీటక విభాగం శాస్త్రవేత్త డాక్టర్ శారద మామిడి రైతులకు ఒక అవగాహన ను నిర్వహించారు. పెనగలూరు, కొండూరు, ఈటమార్పురం, సిద్ధవరం రైతు సేవా కేంద్రాలలో, కోడూరు మండలంలోని శెట్టిగుంట, చియ్యవరం, మారేవారిపల్లె రైతు సేవా కేంద్రాలలో క్షేత్రస్థాయిలో పరిశీలించిన రైతులకు పురుగులు తెగుళ్ల సస్యరక్షణ పై అవగాహన కల్పించామన్నారు, మామిడిలో నల్ల తామర పురుగులు తేనెమంచు పురుగు ఉధృతి ఉన్నట్టు గమనించడం జరిగిందని డాక్టర్ శారద తెలిపారు. ప్రతిమామిడి రైతు తామర పురుగుల నివారణకు నీలి రంగు జిగురు అట్టలను ప్రతి చెట్టుకు అమర్చుకోవాల్సిందిగా రైతులకు సూచించారు. అలాగే తామర పురుగుల నివారణకు ప్రిప్రో నిల్ రెండు లీటర్ల స్పైన్ షాడ్ 4 మిల్లీ లీటర్ల నీటిని కలిపి పిచికారి చేసుకోవాలని అన్నారు. తోటలలో పూత పింది రాలుటను నివారించుటకు ప్లానోఫిక్స్ 0.25 మిల్లీలీటర్ల నీటిని కలిపి పిచికారి చేయాలని తెలిపారు. ప్రతి పిచికారీలో స్టిక్కింగ్ ఏజెంట్ తప్పనిసరిగా వాడాల్సిందిగా రైతులకు తెలిపారు. పూ మొగ్గ దశలో తేనె మంచు పురుగు పక్షి కన్ను తెగులు , బూడిద తెగులు ఆశించే అవకాశం అధికంగా ఉన్నందున మొదటి పిచికారి మోనోక్రోటోఫాస్ కలపాలన్నారు. తెల్ల పూత దశలో ఉన్నప్పుడు ఎటువంటి మందులు పిచికారి చేయకూడదని తెలిపారు. నల్లపూస దశలో తేనె మంచు పురుగు తామర పురుగులు , ఆంత్ర క్రోస్ తెగులు నివారణకు బుప్రోజిన్ తదితర మందులను లీటర్ అన్నిటికి కలిపి పిచికారి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట ఉద్యాన అధికారి జి సురేష్ బాబు, రైల్వే కోడూరు ఉద్యాన శాఖ అధికారులు వెంకట భాస్కర్, సేవా కేంద్ర సిబ్బంది , మామిడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కిలాడి లేడి..మోసం 70 వరకు బాధితులు

**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్:** కడప అన్నమయ్య జిల్లాలలో ప్రాంతంలో సంచరిస్తూ ఉంది..ఈమె టార్గెట్ ఫోన్ పే ఉన్నవాళ్లు.. గూగుల్ పే ఉన్నవాళ్లు మాత్రమే.. వారి వద్దకు ఈ మహిళ ఒక చిన్న బాబుతో వచ్చి.అన్నా మా బాబుకి బాగాలేదు హాస్పిటల్‌కి వెళ్ళాలి మాకు తెలిసిన వాళ్లు హైదరాబాదులో ఉన్నారు. మా బాబుని హాస్పిటల్లో చూపించుకోవడానికి డబ్బులు పంపిస్తారు.. మీ దగ్గర ఫోన్ పే కానీ గూగుల్‌పే కానీఉంటే మా వారు డబ్బులు వేస్తారు. నాకు నగదు ఇవ్వండి అని చెప్పి బతిమాలుతుంది. వీలైతే మీ రెండు కాళ్లు కూడా పట్టుకుంటుంది. ఏడుస్తుంది. మీరు డబ్బులు ఇచ్చిన తర్వాతనే అసలు “కథ “మొదలవుతుంది. హైదరాబాదు లో ఉన్న ఈమె బంధువులు వారి యొక్క టార్గెట్.. ఫోన్ పే సీక్రెట్ లాక్ తెలుసుకోవడం తర్వాత మొబైల్ దొంగతనం మరియు వారి ఫోన్ పే ద్వారా నగదు వారికి సంబంధించిన ఫోన్ పేకి వెంటనే పంపించి హ్యాకింగ్ చేయడం. ఇక్కడ మహిళకు ఫోన్ పే ద్వారా నగదు ఇచ్చిన వ్యక్తి యొక్క ఫోన్ ఫే హ్యాకింగ్ గురి కావడం ఫోన్ పే లో ఉన్నటువంటి నగదు దోచుకోవడం.కడప జిల్లా ప్రాంతంలో ఇలాంటి సంఘటనలు చాలా వరకు చోటు చేసుకున్నాయి. ఇప్పటివరకు ఈ మహిళ మోసం చేసిన వ్యక్తుల యొక్క సంఖ్య 70 వరకు బాధితులు ఉన్నట్లు తెలిసింది.



## అవినీతి అడ్డా మెప్మా కార్యాలయం

**(మొదటి పేజీ తరువాయి)**ఖాన్ చెప్పిందే వేదంలా మెప్మా కార్యాలయం నడుస్తుందన్నారు. అవినీతి అడ్డగా రాయచోటి మేప్మా కార్యాలయం మారిందన్నారు. సిఎంఎంగా పనిచేస్తున్న అబ్బాస్ అలీఖాన్ వేరే ప్రాంతానికి బదిలీ అయిన కూడా కొన్ని రోజులకై మళ్ళీ రాయచోటికే పోస్టింగ్ వేయించుకుంటున్నారంటే పీడీ కార్యాలయంలో ఉన్నతాధి కారుల అండదండలు మెండుగా ఉన్నాయన్నారు. కమ్యూనిటీ అర్గనైజర్లు బ్యాంకు లింకేజీ లోన్ కు రబ్బరు సీల్ స్టాంపు వేసి సంతకం పెడితే లక్షకు రూ.1000 ముడుపులు ఇవ్వాల్సిందేనని ఆర్ పి లకు హుకుం జారిచేస్తూ బెదిరింపులకు గురిచేస్తూ అక్రమ వసూలకు పాల్పడుతున్నారన్నారు. ఈ ఆక్రమ వసూళ్లకు పాల్పడలేక రిసోర్స్ పర్సన్లు, గ్రూప్ సభ్యులు బయభాంత్రులకు గురవుతున్నారన్నారు. ముడుపులు ఇవ్వకుంటే అధికార వేధింపులు, మెమో ఇస్తామని ఆర్పీలపై బెదిరింపులకు గురి చేస్తున్నారన్నారు. అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మేప్మా కార్యాలయం అవినీతి అడ్డగా మారిందన్నారు. రాయచోటిలో తిష్ట వేసిన మహా మహుడన్నారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న ఉన్నతాధికారుల అండదం డలు మెండుగా ఉన్నాయన్నారు. పట్టణ సమైక్య ఖాతాలో ప్రభుత్వ సంక్షేమ నిధులు కోట్లలో స్వాహా చేశారన్నా రు. ఆడిటర్లను కూడా చెప్పు చేతల్లో ఉంచుకునీ తనకు అనుకూలంగా ఆడిట్ చేసుకున్నారన్నారు. ఈయనను ప్రభుత్వం బదిలీ చేసిన అధికారులకు ముడుపులు చెల్లించి రాయచోటిలో పోస్టింగ్ వేయించుకుంటూ రాయచోటికి రావడం ఇది మూడవ సారి అని గుర్తు చేశారు. గతంలో ఈ అధికారి రాయచోటిలో ఓ మహిళ వేధింపుల ఘటన కేసులో ముద్దాయిగా కడప జైలుకు వెళ్లడం జరిగిందని గుర్తు చేశారు. అంతే కాకుండా మదనపల్లిలో గ్రూప్ మహిళా సభ్యురాలిని వేధించిన ఘటనలో మహిళా సభ్యురాలు ఆత్మహత్యాయత్నానికి పాల్ప డిందన్నారు. అనంతరం సభ్యురాలి బందువులు ఆగ్రహించి అ అధికారిపై దాడి చేశారన్నారు. ఈ ఘటన పై పలు పత్రికల్లో కథనాలు వచ్చాయన్నారు. ఇతను మహిళల పట్ల, గ్రూప్ సభ్యులు పట్ల అనుచితంగా ప్రవర్తించేవాడన్నారు. ఇటువంటి అధికారికి ఏ విధంగా పోస్టింగ్ ఇస్తారన్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వ నుండి వ చ్చిన పసుపు కుంకును పథకం కింద రుణమాఫీ నగదును, మున్సిపార్టు నుంచి వచ్చే ఫండ్స్‌ను, నకిలీ గ్రూపులు, లేదా ఫేక్ గ్రూపులు సృష్టించి బ్యాంకులతో కుమ్మక్కై, నకిలీ గ్రూపులు తయారు చేసి ఆ గ్రూపులకు నగదు 2 కోట్లకుపైగా తన ఖాతాలో వేసుకుని అవినీతి చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం రిసోర్స్ పర్సన్ (ఆర్పీ) సర్వేల పేరిట ఇచ్చిన సొమ్మును నొక్కారన్నారు. అంతే కాకుండా కమ్యూనిటీ కోఆర్డినేటర్ ( సిఓ) రమణమ్మ, కళ్యాణ్ బాబు, తిమ్మప్ప నాయుడు అవినీతి అంతా ఇంతా కాదన్నారు. నకిలి గ్రూపులను తయారుచేసి లోన్ ఇప్పించి ఆ సొమ్ము అంతా సిఓలకు ఇవ్వాలంటూ ఆర్పీలపై ఒత్తిడి తీసుకుని వస్తున్నారన్నారు. వారి అవినీతికి సహకరించనీ ఆర్పీలపై మోమో ఇచ్చి ఉద్యోగం నుంచి తొలగిస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. మాపై మెప్పా పిడికి, కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తే మిమ్మల్నే బలి పశు వులు చేస్తామని మెప్మా సీఈవో లు, సీఎంలు బెదిరిస్తున్నారన్నారు. సిఓ రమణమ్మ చిట్టీల వ్యాపారాన్ని విస్తరించుకోవడానికి చిట్టీలు వేయించా లని గ్రూపు సభ్యులను, ఆర్పీలను వత్తిడి చేస్తూ వారిపై వేధింపులకు గురిచేస్తున్నారన్నారు.

మరో సీఓ కళ్యాణ్‌బాబు ఆర్పీల, గ్రూపు సభ్యుల పట్ల అనుచితంగా ప్రవర్తించేవారన్నారు. మరో సీఓ తిమ్మప్ప నాయుడు గతంలో రాయచోటిలో పనిచేసి బదిలీ అయినాకూడా మరలా రాయచోటికి పోస్టింగ్ వేయించు కున్నారన్నారు. ఈయన విధులు నిర్వహించే ఎస్-ఎల్ఎఫ్ (సమాఖ్య)లో అన్ని అవకతవకలు జరిగా యన్నారు. ఇలా చెప్పుకుంటూపోతే వారి బాగోతాలు చాలా ఉన్నాయన్నారు. వెంటనే మెప్మా సిబ్బందిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతానుని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ జిల్లా కమిటీ సభ్యులు చెన్నయ్య, రమణ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## అన్నమాచార్యుల గడ్డపై ఉండడం అదృష్టం



**(మొదటి పేజీ తరువాయి)**రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. బుధవారం అన్నమాచర్ల 522, వ వర్ధంతి సందర్భంగా తాళ్లపాక లోని అన్నమాచార్యుల వర్ధంతి వేడుకలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామికి అత్యంత ప్రియమైన భక్తునిగా పేరుందిన అన్నమాచార్యులు మన ప్రాంతం వారవడం ఎంతో గర్వించదగ్గ విషయమని, ఆయన ఖ్యాతితోపాటు ఆయన పుట్టిన నేలలో మనం తిరుగుతుండడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందని, ఆయన కీర్తిని ప్రపంచానికి చాటి చెబుతూ, ఆయన జన్మస్థలాన్ని ప్రపంచంలోనే ఒక ప్రఖ్యాత ప్రాంతంగా రూపుదిద్దుకునేలా ప్రతి ఒక్కరం కలిసి కృషి



చేస్తామని ఆయన తెలియజేశారు. అన్నమాచార్యుల వర్ధంతి వేడుకలకు ప్రతి ఒక్కరూ హాజరై ఆశీస్సులు పొందాలని ఆయన కోరారు. కలియుగ వైకుంఠ దేవదేవుడు శ్రీ వెంకటేశ్వర స్వామి కటాక్షం కోసం భక్తులంతా పూజలు చేస్తారని, అటువంటి వెంకటేశ్వర స్వామికి అత్యంత ప్రియమైన భక్తునిగా పేరు పొందిన తాళ్లపాక అన్నమాచార్యుల వేడుకలలో పాల్గొనడం తన అదృష్టమని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట రాజంపేట టిడిపి మండల అధ్యక్షుడు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు. క్లస్టర్ ఇంచార్జ్ కొల్లి రెడ్డయ్య నాయుడు. టిడిపి నాయకులు సుబ్రహ్మణ్యం నాయుడు. టీఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్.తెలుగు యువత నాయకులు పాండురాజు. ఆనంద్. పరుశురాం నాయుడు. మోహన్. లక్ష్మీనారాయణ. లక్ష్మీ నరసయ్య పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

## తగ్గేదేలే...ఒక్కొక్కరికి పాతిక...

**(మొదటి పేజీ తరువాయి)తిరగరాసిన చరిత్ర రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలానికి చెందుతుంది. ఈ మండలంలో ఒక్కొక్కరికి పాతిక ఎకరాలైనా దోచుకునేందుకు పుష్ప సినిమాలా తగ్గేదే లే అంటూ గత అధికారులు అడ్డం పెట్టుకుని ఎటువంటి అర్హత లేకపోయినా రెవెన్యూ రికార్డులకు ఎక్కారు.**

**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్:** ఎవరైనా సొంత ఆస్తిని కాపాడుకునేందుకు అనేక ప్రయత్నాలు చేస్తుంటారు. సొంత ఆస్తి జోలికి వస్తే ఎంతటి పోరాటం చేయడానికి అయినా సిద్ధపడతారు. మరి ప్రభుత్వ భూములను సొంత ఆస్తిగా కాపాడాల్సిన తహసిల్దార్లే భూకబ్జాదారులతో చేతులు కలిపి వారి సొంత అబ్బడి సొత్తుల దోచిపెడితే మరి అలాంటి అధికారులు ఏం చేయాలి. అలాంటి సంఘటన ఓబుల వారి పల్లి మండలం పెద్దఓరంపాడు రెవెన్యూ గ్రామంలో విచ్చలవిడిగా చోటుచేసుకున్నాయి. ఓబులవారిపల్లి మండల పరిధిలోని పెద్దఓరంపాడు రెవెన్యూ విలేజ్‌లో ఒకప్పుడు భారీగా ప్రభుత్వ భూములు ఉండేవి. అయితే నడిచిన 20 సంవత్సరాలలో ఓబులవారిపల్లి మండలంలో పనిచేసిన కొందరు అవినీతి అధికారుల ధనదాహానికి ప్రభుత్వ భూములుగా ఉండాల్సిన వందల ఎకరాల భూములు పరుల పాలయ్యాయి. సాక్షాత్తు కొందరు తహసిల్దార్లే ఈ మండలంలో రికార్డులను తారుమారుచేసి, వందల ఎకరాలను ఆన్లైన్ చేసి ప్రభుత్వం పేరుతో ఉండాల్సిన భూములను ప్రైవేటు వ్యక్తుల పేర్లు వచ్చేలా దోచి పెట్టారు. ప్రస్తుతం పెద్ద ఓరంపాడు రెవిన్యూ విలేజ్ లో ఆన్లైన్లో ఉన్న చాలా భూములు అసలు వారికి పట్టానే ఇచ్చిన దాఖలాలు ఉండవు. అయితే బ్రహ్మ మనుషుల తలరాత రాసినట్టు, రెవిన్యూ అధికారులు ప్రభుత్వ భూములను తమ రాతలతో పెద్దలకు కట్టబెట్టి, వారికిదోచిపెట్టి బాగానే వెనకేసుకున్నారనే విషయం ఓబులవారిపల్లి మండల వ్యాప్తంగా తెలిసిన విషయం. మరి ఇంత బహిరంగంగా ప్రభుత్వ భూములను ఆన్లైన్ చేసుకొని ఎటువంటి రికార్డులు లేకపోయినా దోచుకు తింటున్న భూకబ్జాదారుల పైన, సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

**ఒక్కో కుటుంబానికి మినీమం పాతిక ఎకరాలు...**

ఓబులవారిపల్లి మండలం పెద్దఓరంపాడు రెవెన్యూ విలేజ్ లో ఒక్క కుటుంబం మినిమం పాతిక ఎకరాలు టార్గెట్ గా భూ కబ్జాలు కొనసాగాయని సాక్ష్య ధారాలతో సహా స్పష్టంగా అర్థం అవుతున్నాయి. ఒకే కుటుంబం పేరుతో భారీగా ఆన్లైన్లో దర్శనమిస్తున్న, అవి ప్రభుత్వం తెలిసినా మరి ఎందుకు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో, నిబంధనలు ఎందుకు పాటించడం లేదో అర్థం కాని పరిస్థితి. అయితే ప్రభుత్వ భూములపై సరైన పర్యవేక్షణ లేకపోవడం, అధికారులపై నాయకుల ఒత్తిళ్లు ఉండడం, కొంతమంది అవినీతి అధికారులు కొమ్ము కాయడం, ఇలా ఒకటేమిటి కాపాడాల్సిన వారే కబ్జాదారులకు కాపలా కాస్తే ఫలితం ఎలా ఉంటుందో ఒక్క సారి పెద్దఓరంపాడు రెవిన్యూ గ్రామంలో జరిగిన భూ దోపిడీని చూస్తే స్పష్టంగా అర్థం అవుతుంది,,,

**అప్పుడు వారు,, ఇప్పుడు వీరు,,,**

గత వైకాపా ప్రభుత్వంలో ఓబులవారిపల్లి మండలంలో కబ్జాలకు అండగా నిలిచి, ఆగడాలకు అంటూ లేకుండా ఒక నాయకుడు అండగా నిలిస్తే, ప్రస్తుతం వైకాపా అధికారం లేకపోవడంతో టిడిపి ప్రముఖ నాయకులు ఒకరు కబ్జాదారులకు అండగా నిలుస్తూ ఇతరులకు బెదిరిస్తున్నారనే వార్తలు గుప్పుమంటున్నాయి. మరి వీరిద్దరూ ప్రత్యర్థుల అంటే కానే కాదు కేవలం కులానికో, పార్టీకో, వ్యక్తుల కో ప్రాధాన్యత ఇస్తూ మొత్తానికి అందరూ కలిసి ప్రభుత్వ భూములను దోచుకుంటే తాము అండగా నిలుస్తామని చాటి చెప్తున్నారు. అయితే రేపటినుండి వరుస కథనాలతో ఓబులవారిపల్లి మండలంలో జరిగిన భూ బాగోతం పై ఆధారాలతో సహా బయట పెట్టేందుకు నేటి దిన పత్రిక సిద్ధం అయ్యింది.మరి ఓబులవారిపల్లి మండలం రెవిన్యూ శాఖలో జరిగిన చిత్రవిచిత్రాలపై రేపటి నుండి ప్రజలకు తెలియజేయడమే మా పని.



# APPSC, TSPSC గ్రూప్-1, గ్రూప్-2, JL, DL




### పాలిటి పదజాలం

- గ్యాలప్ పోల్ :- ఎన్నికల ముందు పోలింగ్ సర్వే చెయ్యటాన్ని "గ్యాలప్ పోల్"అని అంటారు.
- కార్పెట్ బెగ్గర్ :-ఒక స్థానిక అభ్యర్థిని, స్థానికేతర అభ్యర్థి ఓడించటాన్ని"కార్పెట్ బెగ్గర్ "అని అంటారు.
- కార్పెట్ క్రాసింగ్:-అధికార పార్టీ నుండి, ప్రతిపక్ష పార్టీ సభ్యుడు పార్టీ ఫిరాయించటాన్ని " కార్పెట్ క్రాసింగ్ "అని అంటారు
- ఫ్లోర్ క్రాసింగ్:-ఒక ప్రతిపక్ష పార్టీ నుంచి మరో ప్రతిపక్ష పార్టీకి లేదా అధికార పార్టీకి సభ్యులు వలసరావటాన్ని "ఫ్లోర్ క్రాసింగ్" అని అంటారు.
- హార్స్ ట్రేడింగ్ :-సభ్యులను పెద్ద మొత్తంలో మభ్యపెట్టి అధికార పార్టీలోకి రావడానికి చేసే చర్యను"హర్స్ ట్రేడింగ్" అని అంటారు.
- అభిశంసన తీర్మానం:-50 మంది (పార్లమెంట్ సభ్యుల) మద్దతుతో నిర్దష్టంగా ఒక అంశంపై ప్రభుత్వాన్ని విమర్శించే ఉద్దేశంతో దీనిని ప్రవేశ పెట్టవచ్చు. దీన్ని ఒక మంత్రిపై గాని లేదా మొత్తం మంత్రి మండలిపై గాని ప్రవేశ పెట్టవచ్చు. ఈ తీర్మానం నెగ్గితే ప్రభుత్వం రాజీనామా చేయవలసిన అవసరం లేదు. ఇది కేవలం ప్రభుత్వం యొక్క నైతికపరమైన ఓటమి మాత్రమే.
- విశ్వాస తీర్మానం:-ప్రభుత్వానికి సభలో మెజార్టీ తగ్గినప్పుడు రాష్ట్రపతి విశ్వాసం పొందమని సూచిస్తాడు. దీనిని అధికార పార్టీ లేదా ప్రభుత్వం ప్రవేశపెడుతుంది. విశ్వాస తీర్మానాన్ని సభ తిరస్కరిస్తే ప్రభుత్వం రాజీనామా చేయాలి.
- విశ్వాస తీర్మానం విరిగిపోవడం వలన వి.పి .సింగ్ ప్రభుత్వం -1990, దేవేగౌడ ప్రభుత్వం -1997, వాజ్పేయ్ ప్రభుత్వం-1999 లలో రద్దయ్యాయి.
- మూజువాణి ఓటు:-పార్లమెంట్లో బిల్లుల ఆమోదానికి సభ అధ్యక్షులు, సభ్యుల అభిప్రాయాన్ని నోటితో గాని లేదా చేతులు పైకి ఎత్తడం ద్వారా తెలుసుకుంటారు. దీనినే "మూజువాణి ఓటు "అని అంటారు.
- గెర్రి మాండరింగ్:-ఎన్నికల ముందు నియోజక వర్గాలను తనకు అనుకూలంగా మార్చుకోవటానికి అధికార పార్టీ చేసే ప్రక్రియను"గెర్రి మాండరింగ్" అని అంటారు. ఈ ప్రక్రియ అమెరికా దేశంలో అమల్లో కలదు.
- స్నాప్ పోల్:-కారణము లేకుండా అధికార పార్టీకి అనుకూలంగా ఉన్నప్పుడు దిగువ సభలో రద్దుచేసి ఎన్నికలను నిర్వహించే ప్రక్రియను" స్నాప్ ఫోన్ "అని అంటారు.
- జెనోసైడ్:-ఒక అల్పసంఖ్యక వర్గాన్ని భయభ్రాంతులకు గురి చేస్తూ వారిని పెద్ద మొత్తంలో తుది ముట్టించడాన్ని "జెనోసైడ్" అని అంటారు.



- జస్ సోలి :-సహజంగా పౌరసత్వం పొందడాన్ని" జస్సోలి" అని అంటారు

ఉదాహరణ:-1950 జనవరి 26 తర్వాత భారతదేశంలో పుట్టిన ప్రతి ఒక్క పౌరుడు సహజ పౌరుడే.

- జస్ సాంగ్యునిస్ :-వారసత్వం లేదా రక్తసంబంధం ద్వారా పౌరసత్వాన్ని పొందడాన్ని"జస్ సాంగ్యునిస్"అని అంటారు.
- పార్డన్ (క్షమాభిక్ష):-సుప్రీంకోర్టు విధించిన మరణశిక్షను రాష్ట్రపతి రద్దు చేయడాన్ని "పార్డన్"అని అంటారు.

ఉదాహరణ:-ఆర్టికల్ 72 రాష్ట్రపతి క్షమాభిక్షధికారాన్ని తెలుపుతుంది.

- అసీలమ్ :-అసీలమ్ అనగా రాజకీయ ఆశ్రయం. ఒక వ్యక్తి ప్రాణానికి ఒక దేశంలో ప్రమాదం ఏర్పడినప్పుడు వేరే దేశంలో ఆశ్రయం పొందటాన్నే "అసీలమ్ "అని అంటారు.

ఉదాహరణ: దలైలామా

- సెఫాలజీ :-ఎన్నికల వ్యవస్థను, ఎన్నికల ఫలితాలను మరియు ఓటర్ల ప్రవర్తనను శాస్త్రీయంగా అధ్యయనం చేయటాన్ని " సెఫాలజీ" అని అంటారు.
- రూలింగ్:-పార్లమెంట్లో సందేహం గల అంశాలపై సభ అధ్యక్షుడు ఇచ్చే ఆజ్ఞలను "రూలింగ్" అని అంటారు.
- ఆంగ్లో- ఇండియన్:-తండ్రి లేక తాత ముత్తాతలు యూరప్ దేశస్తులై ఉండి వారు భారత దేశంలో స్థిర నివాసం ఏర్పాటు చేసుకుని ఇక్కడి స్త్రీలనే పెండ్లాడి, సంతానం పొంది కుటుంబాలు ఏర్పరుచుకొని ఉండే వారిని "ఆంగ్లో ఇండియన్ "లుగా పిలవబడుతారు.
- క్వాసీ ఎమర్జెన్సీ :-ఆర్టికల్ 356 ప్రకారం రాష్ట్ర శాసనసభలను రద్దు చేయడం. దీనినే భారత రాజ్యాంగంలో రాష్ట్రపతి పాలన అని అంటారు.
- సీమాంతర చట్టాలు:-పార్లమెంట్ చట్టాలు దేశానికి అంతటికీ మరియు విదేశాలలో ఉన్న భారతీయులకు కూడా వర్తిస్తాయి. వీటినే "సీమాంతర శాసనాలు" అని అంటారు. రాష్ట్రాలకు సీమాంతర శాసనాలు చేసే అధికారం లేదు.
- ఈల్డింగ్ ది ఫ్లోర్ :-సభలో ఒక సభ్యున్ని మాట్లాడటం నిలిపివేయమని చెప్పి మరొక సభ్యుని మాట్లాడటానికి స్పీకర్ అనుమతించే సాంప్రదాయాన్ని "ఈల్డింగ్ ది ఫ్లోర్"అని అంటారు.
- రిసెస్ :-ప్రోరోగ్ మరియు సమన్ మధ్య కాలాన్ని" రిసెస్ " అని అంటారు. ఈ సందర్భంలో శాసనాలు అవసరముంటే భారత రాష్ట్రపతి రాజ్యాంగంలోని ఆర్టికల్ 123 ప్రకారం ఆర్డినెన్స్ జారీ చేస్తాడు.
- సమన్:-పార్లమెంట్ సమావేశాలకు భారత రాష్ట్రపతి ఆహ్వానించడానికి" సమాన్" అని అంటారు.
- ప్రోరోగ్ :-పార్లమెంట్ శాసనసభ సమావేశాలను రాష్ట్రపతి లేదా రాష్ట్ర గవర్నర్ దీర్ఘకాలికంగా వాయిదా వేయడం లేదా ముగిసినాయని ప్రకటించే దానిని "ప్రోరోగ్"అని అంటారు.
- సైనెడై:-సభా సమావేశాలకు చాలా రోజులుగా అంతరాయం కలిగినప్పుడు సభ అధ్యక్షులు సభను నిరావధికంగా వాయిదా వేయడాన్ని" సైనడై"అని అంటారు.
- అడ్జర్న్ :-సభా అధ్యక్షుడు కోరం లేనప్పుడు లేదా సభను నిర్వహించడం కష్టంగా ఉన్నప్పుడు సభను తాత్కాలికంగా వాయిదా వేయటాన్ని "అడ్జర్న్"అని అంటారు.
- వాయిదా తీర్మానం:-అత్యంత ప్రాముఖ్యం గల అకస్మిక సంఘటనలు చర్చించటానికి 50 మంది సభ్యుల మద్దతుతో దీన్ని ప్రవేశ పెట్టవచ్చు. స్పీకర్ అనుమతిస్తే మిగతా వ్యవహారాలను వాయిదా వేసి దీనిపై చర్చ జరుగుతుంది.
- శూన్య సమయం:-ప్రశ్నోత్తరాల సమయం తర్వాత ప్రధాన అజెండా ముందుండే సమయాన్ని (12-01) శూన్య సమయం అని అంటారు. ఇందులో ముందస్తు అనుమతి లేకుండా ప్రశ్నలు అడగవచ్చు. శూన్య సమయం పై స్పీకర్ నిర్ణయమే తుది అంశంగా పాటించబడుతుంది. శూన్య సమయానికి నిర్మితకాల పరిమితి ఉండదు. 1962 సంవత్సరం నుంచి భారతదేశం స్వతహాగా దీన్ని ప్రారంభించింది.
- డిఫాక్టో సావర్నిటి :-ఇది ఫ్రెంచ్ పదం. డి అనగా అర్ధం అధికారం. ఫాక్టో అనగా వాస్తవంగా అని అర్ధం. వాస్తవంగా అధికారం ఎవరు చలాయిస్తారో అతనిని డిఫాక్టో సావర్నీటి అని అంటారు.

ఉదాహరణ:-భారత - ప్రధానమంత్రి ఇంగ్లాండ్ - ప్రధాని.

- డిజ్యూర్ సావర్నిటి :-ఇది ఫ్రెంచ్ పదం. డి అనగా అధికారం. జ్యూర్ అనగా న్యాయం లేదా చట్టం. చట్టం ప్రకారం అధికారం గలవారు అని అర్ధం.

ఉదాహరణ :- భారత లో రాష్ట్రపతి

- బఫర్ స్టేట్:-రెండు పెద్ద రాజ్యాల మధ్య ఉండే చిన్నతటస్థ రాజ్యాన్ని" బఫర్ స్టేట్" అని అంటారు.
- డెమోగాగ్ :-ఉద్వేక్తపూరితమైన ఉపన్యాసాల ద్వారా అబద్ధాలను దుష్ప్రచారం చేసే వ్యక్తిని "డెమోగాగ్"అని అంటారు.
- డిఫాల్ట్ పవర్:-స్థానిక ప్రభుత్వాలు నిర్ణితకాలంలో వాటి విధులు నిర్వర్తించని పక్షంలో రాష్ట్ర ప్రభుత్వమే వాటిని నిర్వహించడాన్ని" డిఫాల్ట్ పవర్" అని అంటారు.
- లేజాపేర్ :-ఇది ఫ్రెంచ్ పదం. లేజాపేర్ అనగా జోక్యం చేసుకోకు. వ్యక్తి వ్యవహారాలలో రాజ్యం జోక్యం చేసుకోకపోవడాన్నే "లేజాపేర్"అని అంటారు.
- బేగర్ :-ఏమి ఆశించకుండా బలవంతంగా పని చేయించుకోవడానికి "బేగర్ "అని అంటారు.
- కలరబుల్ లెజిస్లేచర్:-రాష్ట్ర జాబితాలోని అంశంపై పార్లమెంట్ చట్టం చేయడాన్ని "కలరబుల్ లెజిస్లేచర్"అని అంటారు.



నరేష్ జాటోత్ .
రాజనీతి శాస్త్ర అధ్యాపకుడు.
ప్రభుత్వ డిగ్రీ కళాశాల,
రామన్నపేట

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం-2025
## ముఖ్యమైన అంశాలు

- అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా మార్చి 8న జరుపుకుంటారు. జాతీయ, జాతి, భాషా, సాంస్కృతిక, ఆర్థిక లేదా రాజకీయ సరిహద్దుల్లో మహిళలు సాధించిన విజయాలకు గుర్తింపు పొందిన రోజు ఇది.
- 2025 అంతర్జాతీయ మహిళా దినోత్సవం యొక్క థీమ్ అన్ని మహిళలు మరియు బాలికలకు: హక్కులు. సమానత్వం.సాధికారత.( For ALL Women and Girls: Rights. Equality. Empowerment.)
- మార్చి 3, 2025న, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి ముందు నమో యాప్ ఓపెన్ ఫోరమ్లో భారతదేశం అంతటా మహిళలు తమ స్ఫూర్తిదాయకమైన జీవిత ప్రయాణాలను పంచుకోవాలని ప్రోత్సహించారు.
- భారత రాజ్యాంగం దాని ప్రవేశిక, ప్రాథమిక హక్కులు మరియు రాష్ట్ర విధాన నిర్దేశక సూత్రాలలోని నిబంధనల ద్వారా లింగ సమానత్వాన్ని హామీ ఇస్తుంది.
- ఆర్టికల్ 14 చట్టం ముందు సమానత్వాన్ని నిర్ధారిస్తుంది, ఆర్టికల్ 15 లింగం ఆధారంగా వివక్షతను నిషేధిస్తుంది.
- ఆర్టికల్ 51(ఎ)(ఇ) పౌరులు మహిళల గౌరవాన్ని కించపరిచే పద్ధతులను త్యజించమని ప్రోత్సహిస్తుంది
- ఆదేశిక సూత్రాలు, ముఖ్యంగా ఆర్టికల్ 39 మరియు 42 , సమాన జీవనోపాధి అవకాశాలు, సమాన వేతనం మరియు ప్రసూతి ఉపశమనాన్ని నొక్కి చెబుతున్నాయి..
- మహిళలపై అన్ని రకాల వివక్షత నిర్మూలనపై సమావేశం (CEDAW, 1979)
- బీజింగ్ డిక్లరేషన్ అండ్ ప్లాట్ఫామ్ ఫర్ యాక్షన్ (1995)
- అవినీతికి వ్యతిరేకంగా ఐక్యరాజ్యసమితి సమావేశం (2003)
- స్థిరమైన అభివృద్ధి కోసం అజెండా 2030.

### మహిళల అభ్యున్నతికి ప్రభుత్వ పథకాలు

మహిళా సాధికారత మరియు ఆర్థిక స్వాతంత్ర్యానికి విద్య కీలకం. ప్రాథమిక విద్య నుండి ఉన్నత విద్య వరకు బాలికలకు నాణ్యమైన విద్యకు సమాన ప్రవేశం ఉండేలా భారతదేశం అనేక కార్యక్రమాలను చేపట్టింది. విద్యలో లింగ సమానత్వం గణనీయంగా మెరుగుపడింది, ఇటీవలి సంవత్సరాలలో మహిళల నమోదు పురుషుల నమోదును అధిగమించింది.

- ఉచిత మరియు నిర్బంధ విద్య హక్కు చట్టం, 2009 పాఠశాలలు అన్ని పిల్లలకు అందుబాటులో ఉండేలా చూస్తుంది.
- బేటీ బచావో బేటీ పడావో : పిల్లల లింగ నిష్పత్తిని మెరుగుపరచడం మరియు బాలికల విద్యను ప్రోత్సహించడంపై దృష్టి పెడుతుంది.
- సమగ్ర శిక్షా అభియాన్ : పాఠశాల మౌలిక సదుపాయాలు మరియు బాలికలకు అనుకూలమైన సౌకర్యాలకు మద్దతు ఇస్తుంది.
- జాతీయ విద్యా విధానం 2020 విద్యలో లింగ సమానత్వం మరియు చేరికకు ప్రాధాన్యత ఇస్తుంది.
- ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలు : గిరిజన బాలికలకు నాణ్యమైన విద్యను ప్రోత్సహించడం.
- 2017-18 నుండి స్త్రీ స్థూల నమోదు నిష్పత్తి (GER) పురుషుల GER ను అధిగమించింది.
- ఉన్నత విద్యలో మహిళల నమోదు : 2.07 కోట్లు (2021-22), ఇది మొత్తం 4.33 కోట్ల మందిలో దాదాపు 50%.
- 2014-15లో 63గా ఉన్న స్త్రీలకు 100 మంది పురుషుల అధ్యాపక నిష్పత్తి 2021-22లో 77 కి మెరుగుపడింది .
- STEMలో మహిళలు : మొత్తం STEM నమోదులో 42.57% (41.9 లక్షలు).
- విజ్ఞాన్ జ్యోతి (2020) ప్రాతినిధ్యం తక్కువగా ఉన్న ప్రాంతాలలో బాలికలకు STEM విద్యను ప్రోత్సహిస్తుంది.
- ఓవర్సీస్ ఫెలోషిప్ పథకం ప్రపంచ పరిశోధన అవకాశాలలో మహిళా శాస్త్రవేత్తలకు మద్దతు ఇస్తుంది.
- నేషనల్ డిజిటల్ లైబ్రరీ, స్వయం, మరియు స్వయం ప్రభ ఆన్లైన్ అభ్యాసానికి ప్రాప్యతను నిర్ధారిస్తాయి.

N.Jagadeesh
Content Writer, V. J. Study Circle

# సమాజ సేవలకు కోనేటి సులోచనను వరించిన పురస్కారం

- యునైటెడ్ నేషన్స్ ఇంటర్నేషనల్ పీస్ కౌన్సిల్ డాక్టరేట్ ప్రదానం






**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్** : సమాజ సేవా కార్యక్రమాలలో తనదైన పాత్ర పోషిస్తున్న అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణానికి చెందిన నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ ఏపీ మహిళ ప్రధాన కార్యదర్శి కోనేటి సులోచనకు అరుదైన గౌరవం లభించింది.ఆమె సేవలను గుర్తించి యునైటెడ్ నేషన్స్ ఇంటర్నేషనల్ పీస్ కౌన్సిల్ సంస్థ డాక్టరేట్‌కు ఎంపిక చేసింది.ఇటీవల తమిళనాడు రాష్ట్రం పాండిచ్చేరిలో జరిగిన కార్యక్రమంలో జాతీయస్థాయిలో వివిధ రంగాలలో విశేష సేవలు అందించిన పలువురిని గుర్తించి డాక్టరేట్లను ప్రదానంచేసింది. ఇందు లో భాగంగా కోనేటి సులోచనకు అత్యుత్తమ సేవల విభాగంలో డాక్టరేట్ అందజేశారు.ఈ సందర్భంగా బుధవారం కోనేటి సులోచన మాట్లాడుతూ తన సేవలను గుర్తించి తనకు డాక్టరేట్ అందజేసిన యునైటెడ్ నేషన్స్ ఇంటర్నేషనల్ పీస్ కౌన్సిల్ సంస్థకు కృత జ్ఞతలు తెలియజేసుకుం టున్నా న న్నారు.ఈ డాక్టరేట్ తన బాధ్యతను మరింత పెంచిం దని,ఇదే స్ఫూర్తితో సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తానని ఆమె స్పష్టం చేశారు.దేశంలోని ప్రముఖుల సమక్షంలో డాక్టరేట్ అందుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. తనకు డాక్టరేట్ రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసుకుం టున్నాన న్నారు. అదేవిధంగా డాక్టరేట్ అందుకున్న కోనేటి సులోచనను పట్టణంలోని పలువురు ప్రముఖులు అభినందించారు.

# శ్రీ సీతారాముల విగ్రహ ప్రతిష్టాత్మనకు అందరూ ఆహ్వానిలే



**పుల్లంపేట, మేజర్‌న్యూస్:**
మార్చి 26వ తేదీన పుల్లంపేట మండల పరిధిలోని వత్తలూరులో నూతనంగా నిర్మించిన రామాలయం నందు ఏప్రిల్ రెండవ తేదీ నుండి మూడు రోజులపాటు విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలను వైభవంగా నిర్వహి స్తున్నట్లు నిర్వాహకులు విలేకరుల సమావేశంలో తెలిపారు. అందులో భాగంగా 2వ తేదీ ఉదయం ప్రత్యేక పూజ, హోమ కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. 3వ తేదీ ఉదయం మూలమంత్ర జపం,నవగ్రహ జపములు, దీక్షా హోమం, సాయంత్రం అష్టోత్తర శత దీపాలంకరణ సేవ, వేద పారాయణం, శయ్యాదివాసం, పుష్పాదివాసం,మంత్రపుష్పం కార్యక్రమాలు జరుగుతున్నట్లు పేర్కొన్నారు. 4వ తేదీ ఉదయం 9 గంటల 20 నిమిషాల నుండి సీతారాముల విగ్రహ శ్రీ సీతా లక్ష్మణ హనుమంత సమేత శ్రీరామ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఉంటుందని అనంతరం కళ్యాణ మహోత్సవాన్నివైభవంగానిర్వహించనున్నట్లు తెలియజేశారు.కళ్యాణ అనంతరం గ్రామ పుర వీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనం ఇస్తారనివత్తలూరుగ్రామస్తులు తెలియజేశారు.

# 28న హుండీ లెక్కింపు

ఈవో శ్రీధర్

**సిద్ధవటం మేజర్ న్యూస్ :** మండలంలోని వంతాటి పల్లె గ్రామంలంకమల్ల అడవుల్లో వెలసిన శ్రీ నిత్యపూజేశ్వర ఆలయ హుండీలెక్కింపుమార్చి 28 శుక్రవారం ఉదయం 10 గంటలకు జరుగుతుందని ఆలయ ఈవో శ్రీధర్ అన్నారు భక్తులు హుండీ లెక్కింపు పరకామణిలో పాల్గొనాలని తెలియజేశారు



# ఆదర్శ పాఠశాల ఆరవ తరగతి ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం..



**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువు ఆదర్శ పాఠశాలలో ప్రవేశాలకు ఈనెల 31వ తేదీ లోపు ఆన్లైన్లోదరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ కవిత తెలిపారు. ఓసి, బిసి దరఖాస్తుదా రులు రూ 150 ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ 75 పరీక్ష రుసుం చెల్లించాలన్నారు. వీరికి ఏప్రిల్ 20వ తేదీన తెలుగు, ఇంగ్లీష్ మీడియం లలో ఉదయం 10 గంటల నుండి 12 గంటలవరకుప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. పరీక్షల్లో ఓసి, బిసి అభ్యర్థులు 35 మార్కులు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 30 మార్కులు సాధించాల న్నారు. పరీక్షల్లోసాధించినమార్కులు ఆధారంగా రిజర్వేషన్ ఆఫ్ రూల్ ప్రకారం ప్రవేశాలు ఉంటాయని ఇతర వివరాలుకు పాఠశాలలో సంప్రదిం చాలన్నారు.

# నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని కలిసిన యల్లటూరు శ్రీనివాస రాజు



**రాజంపేట, మేజర్ న్యూస్ :** రాజంపేట పార్లమెంటు బిజెపి అభ్యర్థిగా గత ఎన్నికలలో పోటీ చేసిన బిజెపి నేత ,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని బుధవారం హైదరాబాద్‌లో వారి కార్యాలయములో జనసేననేతయల్లటూరు శ్రీనివాసరాజు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు ప్రస్తుత రాజకీయాలపై సుదీర్ఘంగా చర్చించారు. అలాగే రాజంపేట పార్లమెంటు పరిధిలో భవిష్యత్తులో చేపట్టవలసిన కార్యక్రమాలు, అభివృద్ధి పనులు గురించి చర్చించారు.

# కూటమి ప్రభుత్వంలో నైనా గిరుజనులకు కష్టాలు తప్పేనా?

ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని దాటుతున్న అభాగ్యులు

**రైల్వేకోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు మండలంలో గంగిరెడ్డుల మిట్ట గ్రామానికి చేరుకోవాలంటే వాగు దాటి పోవాల్సి వస్తోందని రైల్వే కోడూరు మండలం చియ్యవరం పంచాయతీలోని గంగిరెడ్డుల మిట్ట గిరిజన కాలనీవాసులు తీవ్ర ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. గతంలో వడ్డిపల్లి నుండి వెళ్లడానికి రైతుల సహకారంతో తాత్కాలికంగా రహదారి ఏర్పాటు చేశారని తెలిపారు. గ్రామంలో ఎటువంటి అవసరం వచ్చినా నిత్యావసర సరుకుల కోసం మూడు కిలోమీటర్లు వెళ్ళాల్సి వస్తోందని, వాగు దాటి వెళితే కిలోమీటర్ లోపు వెళ్ళవచ్చు అని వాళ్ళు తెలిపారు.అదేవిధంగా సదర మండలంలో అనంతరాజుపేట పంచాయతీలో రామయ్య పాలెం కు పోవాలన్నా వర్షా బావ దాటికి కొన్ని వేల ఎకరాలు ఉన్న వ్యవసాయదారులు విద్యార్థులు గ్రామంలోని ప్రజలు నిత్యావసర సరుకుల కోసం టౌన్ కు పోవాలంటే వర్షాకాలంలో ప్రతి సంవత్సరం తాత్కాలికంగా వేసిన రోడ్డు కొట్టుకుపోతూనే ఉంది. సంబంధిత అధికారులు తూ తూ మంత్రంగా రోడ్డు వేసి ప్రతి ఏటా డబ్బులు దండుకుంటున్నారు. ఈ రోడ్డు కు శాశ్వతంగా రోడ్డు మార్గాన్ని వేసే నాయకుడు గాని , పంచా యతీ అధికారులు కానీ ఈ రోడ్డుకు శాశ్విత పరిష్కారం చూపలేక పోతున్నారు.కొంతమంది నాయకులు పది సంవత్సరాలుగా అదో, ఇదోఅని కాలయాపన చేస్తూ ఉన్నారు. గత పది సంవత్సరాలుగా తాత్కాలికలు వేసిడబ్బులుదండుకుంటున్నారు.ఈకూటమి ప్రభుత్వం లోనైనా సంబంధిత అధికారులు వారి కష్టాలను దృష్టిలో ఉంచుకొని వారిపట్ల చొరవచూపిశాశ్వితమార్గాన్నిచూపాలనిగిరిజనులు కోరుతున్నారు.



# నవోదయ ప్రవేశ పరీక్షలు ఉత్తీర్ణత సాధించిన గగన సింధు

**పుల్లంపేట,మేజర్‌న్యూస్:** పుల్లంపేట శ్రీ ప్రత్యూష హైస్కూల్‌కు చెందిన యు.గగన సింధు నవోదయ 6వ తరగతి ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించింది. మంగళవారం ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. గగన సింధు 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు శ్రీ ప్రత్యూష హై స్కూల్లో చదివింది . గగన సింధు నవోదయ ప్రవేశ పరీక్షల్లో ఉత్తీర్ణత కావడం పట్ల కరస్పాండెంట్ కాసల భాను ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు జి. సుబ్బ నరసింహులు, ప్రిన్సిపాల్ టీ.వీరాజశేఖర్‌ఉపాధ్యాయులు రవీంద్ర బాబు,షబీనా,నాగలక్ష్మి,రాధ, వాసు దేవరాజు సురేష్ సరళమ్మ ప్రసన్న బాబు మొదలగు వారు హర్షం వ్యక్తం చేసి గగన సింధుని అభినందించారు. ఏ పాప తండ్రి సీతారాంపేట గ్రామస్తుడైనఉమ్మడిజానకిరామ్ ఫోటోగ్రాఫర్‌గా పనిచేస్తున్నాడు.తల్లి పేరు పార్వతి.



# డిజిటల్ మోసం,సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

– మిట్స్ కళాశాల కమ్యూనిటీ ఔట్రీచ్ కార్యక్రమం





**కురబలకోట,మేజర్‌న్యూస్** : మదనపల్లె సమీపంలోని మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల)లోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం (సైబర్ సెక్యూరిటీ) ఆంధ్రప్రదేశ్‌లోని అన్నమయ్య జిల్లా,వాల్మీకిపురంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకులంలో బుధవారం డిజిటల్ మోసం సైబర్ నేరాలపై అవగాహనపై కమ్యూనిటీ ఔట్రీచ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ మాట్లాడుతూ వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ డిజిటల్ యుగంలో,విద్యార్థులు సంభావ్య ఆన్‌లైన్ బెదిరింపుల గురించి తెలుసుకోవడం మరియు సైబర్ మోసం మరియు నేరాల నుండి తమను తాము ఎలా రక్షించుకోవాలో నేర్చుకోవడం చాలా అవసరమమన్నారు.వివిధ ఔట్రీచ్ చొరవల ద్వారా సైబర్ భద్రత గురించి అవగాహన వ్యాప్తి చేయడానికి మిట్స్ కళాశాల నిరంతరం దోహదపడుతుందని,స్కూల్ విద్యార్థులు దశ నుంచే అవగాహన కల్పించేందుకు ఎల్లప్పుడు ముందుటామన్నారు.ఇందులో భాగంగా వాల్మీకిపురంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకులంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ లక్ష్మి ప్రీతీ మరియు విద్యార్థులు వెళ్లి ఫిషింగ్ ప్రయత్నాలను గుర్తించడం, సురక్షితమైన ఇంటర్నెట్ వినియోగం,పాస్‌వర్డ్‌లను రక్షించడం సైబర్ సంఘటనలను నివేదించడంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఆకర్షణీయంగా మార్చడానికి నిజ జీవిత కేస్ స్టడీస్ ఆచరణాత్మక ప్రదర్శనలు పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో గురుకులం విద్యార్థులు ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. యువ మనస్సులలో అవగాహన పెంపొందించడానికి మరియు బాధ్యతాయుతమైన డిజిటల్ పౌరసత్వాన్ని ప్రోత్సహించడానికి, సురక్షితమైన డిజిటల్ అక్షరాస్యత కలిగిన సమాజాన్ని సృష్టించడంలో దోహదపడటానికి మిట్స్ ఎల్లప్పుడు ముందు ఉంటుందన్నారు.

# ఆర్ఎంపి,పియంపిలు అవగాహనతో కూడిన వైద్యం అందించాలి

– తమ పరిధి మేరకు రోగులకు వైద్యం చేయాలి – అవగాహన సదస్సులో అడిషినల్ డియం అండ్ హెచ్ఓ దేవశిరోమణి వెల్లడి





**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్** : జిల్లా వ్యాప్తంగా ఆర్ఎంపి, పియంపిలపై అక్కడక్కడ పిర్యాదులు రావడంతో జిల్లా కలెక్టర్ స్పందిస్తూ అలాంటి వాటిపై చర్యలు తీసుకోవాలని చెప్పడం జరిగిందని అడిషినల్ డియం అండ్ హెచ్ఓ దేవ శిరోమణి తెలిపారు.ఇందులో భాగంగా బుధవారం స్థానిక రింగ్ రోడ్డు నందు గల శ్రీరస్తు ఫంక్షన్ హాల్ నందు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పియంపి మరియు ఆర్ఎంపిలకు అవగాహన కార్యక్రమం జరిగింది.ప్రైమరీ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సి.యస్.కుమార్ అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అడిషినల్ డియం అండ్ హెచ్ఓ డాక్టర్ దేవ శిరోమణి,డిప్యూటీ డియం అండ్ హెచ్ఓ డాక్టర్ బి.రమేష్ బాబు,ప్రధాన కార్యదర్శి యమలా సుదర్శనం, ఉపాధ్యక్షులు ప్రభాకర్ నాయుడు,హర్ష వర్ధనమ్మ,కోశాధికారి ఆదినారాయణలు హాజరయ్యారు.ఈ సందర్భంగా అధికారులు దేవ శిరోమణి, రమేష్ బాబులు మాట్లాడుతూ ఆర్ఎంపి,యంపిపిలకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి వారి పరిధిలో మాత్రమే వారు వైద్య సేవలను అందించే విధంగా గ్రామీణ ప్రజలకు,రవాణా సౌకర్యం లేని వారికి మంచి జరిగేలా చూడటమే ఈ కార్యక్రమం ముఖ్య ఉదేశ్యమన్నారు.ఇలాంటి అవగాహన కార్యక్రమాలు జిల్లా కేంద్రం రాయచోటి,కోడూరు,పీలేరు మదనపల్లిలో ఏర్పాటు చేశామని తెలిపారు. ఆర్ఎంపిలు వారి పరిధి దాటి వైద్యం అందిస్తున్నారని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితి కొంత మరకు ప్రజలకు హానికరమ న్నారు.కొంత మంది మహిళా ఆర్ఎంపిలు ఎలాంటి అర్హత లేకున్నా అబార్షన్స్, డెలివరిలు చేయడం వలన ఒక్కొక్కసారి మాత శిశువులు ప్రమాదంలో పడుతున్నారని గుర్తుచేశారు.ఈ నేపథ్యంలో మాతాశిశు మరణాలను తగ్గించడానికి ఎవరి పరిధిలో ఎంత వరకు వైద్యం అందించాలో సూచించడం జరిగిందని పేర్కొన్నారు. అనారోగ్యంతో వచ్చిన వారికి ప్రాథమిక వైద్యం అందించి,రోగులకు మరుగైన వైద్యం కోసం ప్రభుత్వ లేదా ప్రయివేట్ ఆసుపత్రులకు పంపించాలని తెలి పారు. ఈ కార్యక్రమంలో ప్రతాప్,మధు, రామాంజులు, ఆదినారా యణ, శంకర్, నాగరాజు, చంద్రశేఖర్ ఆర్ఎంపి వైద్యులు పాల్గొన్నారు.

# పనులు వేగవంతంగా చేయండి : పంచాయతీరాజ్ ఏఈ నాగరాజు

**సిద్ధవటం మేజర్ న్యూస్ :** మండలంలోని నేకనాపురం గ్రామంలో జరుగుతున్న పనులను పంచాయతీరాజ్ ఏఈ నాగరాజు ఆకస్మిక తనిఖీ చేసి పనులు వేగవంతంగా చేయాలని ఆయన ఆదేశించారు ఈ సందర్భంగా ఆయన బుధవారం పంచాయతీరాజ్ నాగరాజు మాట్లాడుతూ గ్రామంలో గ్రామపంచాయతీ కాంపౌండ్ వాల్ ప్రాథమిక పాఠశాల ఆవరణంలో బండ పరుపు గాను లక్ష రూపాయల నిధులతో పనులు జరుగుతున్నాయని పనులు వేగంగా చేయాలని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఈశ్వర్ రెడ్డి పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు



# వయోవృద్ధుల వేదనకు అద్దంపట్టిన ఆ..వేదన లఘు చిత్రంపై ప్రశంసలు

– విజయనగరం జిల్లాలో ఎపి రాష్ట్ర సీనియర్ సిటిజెన్స్ అసోషిమేషన్ సమావేశం

– మునిగోపాల కృష్ణ ధనలక్ష్మి దంపతులకు ఘనంగా సన్మానం



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ స్టేట్ సీనియర్ సిటిజెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం విజయనగరం జిల్లాలో రాష్ట్ర అధ్యక్షులు నారాయణమూర్తి,ప్రధాన కార్యదర్శి రామ చంద్ర రావు,రాష్ట్ర కోశాధికారి ఉమా మహేశ్వరల ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మోతుకూరి వెంకటేశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్.మునిగోపాలకృష్ణను ఆహ్వానించారు.ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు ఆర్.పి. కుప్పరావు,జిల్లా ప్రధాన కార్యదర్శి సత్యమూర్తి,స్టేట్ సెక్రటరీ సూర్యనారాయణ, డాక్టర్ చంద్రశేఖర్ల అధ్యక్షతన నిర్వహించారు .ఇందులో భాగంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ రైల్వే రాయితీని పునరుద్ధరించాలని రాజస్థాన్ రాష్ట్రం ఉదయ ఉదయపూరులో జరిగిన నేషనల్ కాన్ఫరెన్స్ ఈ అంశాన్ని ఏకగ్రీవంగా తీర్మాణించారన్నారు.అన్నమయ్య జిల్లా అధ్యక్షులు,రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్. మునిగోపాలపాలకృష్ణ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ లో సీనియర్ సిటిజన్లకు 25 శాతం ఆర్టీసీ ప్రయాణంలో రాయితీ రావడానికి కారణం రాష్ట్ర అధ్యక్షులు నారాయణ మూర్తి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరమేశ్వర రెడ్డిల విజ్ఞప్తిని ఎపి ముఖ్యమంత్రి ఆర్టీసీ చైర్మనుకు చెప్పడం ద్వారా లభించినదని చెప్పారు. మోతుకూరి వెంక టేశ్వర రావు మాట్లాడుతూ సీనియర్ సిటిజన్లకు స్ఫూర్తిగా కనువిప్పు, ఆవేదన షార్ట్ ఫిలిమ్స్ రాష్ట్ర,జాతీయ స్థాయిలో చక్కటి సందేశాన్ని అందించాయన్నారు.కాగా లఘు చిత్రాలు నిర్మించి దేశ వ్యాప్తంగా వయోవృద్ధులు సమస్యలు ఆవేదనను చాటి చెప్పిన మునిగోపాల కృష్ణ, ధనలక్ష్మిలను దుశ్శాలువ, పుష్పగుచ్ఛం, పూలమాల జ్ఞాపికతో ఘనంగా సన్మానిం చారు. అలాగే రామచంద్రరావు రాష్ట్ర స్థాయిలో సీనియర్ సిటిజన్స్ సేవలను వివరించారు.

# తాగునీటి సమస్య ఉంటే మా దృష్టికి తీసుకురండి

మండల అభివృద్ధి అధికారి



**సిద్ధవటం మేజర్ న్యూస్ :** వేసవికాలం దృష్టిలో పెట్టుకొని ప్రజలకు త్రాగునీటి ఎద్దడి లేకుండా పరిష్కారం దిశగా ముందుకెళ్తామని మండల అభివృద్ధి అధికారి ఫణి రాజకుమారి తెలియజేశారు మండలంలోనిచాముండేశ్వరిపేటగ్రామంలో బుధవారం స్పెషల్ డ్రై ప్రోగ్రాం లో మండల అభివృద్ధి అధికారి ఫణి రాజకుమారి మాట్లాడుతూ గ్రామంలో అపరిశుభ్రత లేకుండా, ప్రతి ఒక్కరూ బాధ్యత వహించి గ్రీన్ అంబాసిడర్ వాహనంలో చెత్త వెయ్యాలని వేసవిని దృష్టిలో పెట్టుకొని త్రాగునీటి ఎద్దడి రాకుండా పరిష్కారం చేస్తామని గ్రామంలో ఏదైనా సమస్య ఉంటే సచివాలయంలో ఫిర్యాదు చేయాలని ఆమె అన్నారు అనంతరం, గత ఏడాది ఆగస్టు నెలలో20 వేల రూపాయలఉపాధిహామీనిధులతో హార్టికల్చర్ ద్వారా మహిళ రైతు కరీం మున్నిసా ఒక ఎకరా పొలంలో సాగుచేసిన నిమ్మ తోటను పరిశీలించి సలహాలు సూచనలు అందించారు ఉపాధి హామీ ఏపిఓ నరసింహులు, పంచాయతీరాజ్ ఏఈ నాగరాజు టెక్నికల్ అసిస్టెంట్ఓబులరెడ్డి నే క నా పురం సర్పంచ్ ఈశ్వర్‌రెడ్డిసచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

# నందలూరు బార్ అధ్యక్షుడుగా నరసింహులు



దాసరి నరసింహులు (ఫైల్ ఫోటో)

**నందలూరు మేజర్ న్యూస్:** నందలూరు మండల పరిధిలో గల ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేటివ్ కోర్టు నందు బుధవారం నందలూరు బార్ ప్రెసిడెంట్ ఎన్నికలలో దాసరి నర్సింహులు సమీ ఉల్లా ఖాన్.అడ్వకేట్ పోటీ పడగా 5 ఓట్ల మెజారిటీతో నర్సింహులు బార్ ప్రెసిడెంట్గా గెలు పొందారు.ఈ ఓటింగ్ లో 21మందిఅడ్వొకేట్లుపాల్గొన్నారు. ఈ విధంగా 5వ సారి బార్ ప్రెసిడెంట్గా నర్సింహులు ఎన్నిక కావడం జరిగినది వైస్ ప్రెసిడెంట్గా షేక్ మహమ్మద్ అలీ , జనరల్ సెక్రటరీగా గొబ్బిళ్ళ సుబ్బరామయ్య జాయింట్ సెక్రటరీగా నాయన పల్లి అనుదీప్ జై సింహ , ట్రెజరర్ గా వినయ్ కుమార్ కల్చరల్ సెక్రటరీగా ముంగి మోహన్ , లైబ్రరీ సెక్రటరీగా స్వేచ్ఛ , లేడీ రిప్రజెంటేటివ్గా మాడపూడి నళిని, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్స్గా ఒ .వి.కృష్ణారెడ్డి , హెచ్. ఆనంద్ కుమార్ , డి. మల్లికార్జున , ఆకేపాటి శివ కుమార్ రెడ్డి ఎగ్జిక్యూటివ్ బాడీగా నియమించడం జరిగినది. చాల సంతోసమైనదని ఈ సందర్భంగా ప్రెసిడెంట్గా ఎన్నికైన డి.నర్సింహులు మాట్లాడుతూ న్యాయవాదుల సంక్షేమం కోసం నందలూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకు క్రొత్త బిల్డింగ్ కోసం ప్రయత్నిస్తానని తెలియచేస్తూ నాకు సహకరించిన సహ న్యాయవాదుల. మిత్రులందరికీ నా కృతజ్ఞతలు తెలియ చేస్తున్నాను అన్నారు.ఈ ఎన్నికల పరిశీలకులుగా ఒ.వి..కృష్ణారెడ్డి వ్యవహరించారు.



విజయానందంలో ఎగ్జిక్యూటివ్ బాడీ సభ్యులు

# చేనేత కార్మికుడి ఇంట వికసించిన విద్యాకుసుమం

### – జవహర్ నవోదయకు ఎంపికైన వేల్పుల హరిణి



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** చేనేత కార్మికుడి ఇంట విద్యా కుసుమం వికసించింది. అన్నమయ్య జిల్లా,మదనపల్లి మండలం,కోళ్లబైలు పంచాయతీ, వెంకటేశ్వరపురంలో నివాసం ఉంటున్న వేల్పుల శివప్రసాద్,వేల్పుల శోభ కుమార్తె 6వ తరగతి ప్రవేశాలకై నిర్వహించిన జవహర్ నవోదయ ఎంట్రన్స్ పరీక్ష హాజరైంది. ఇటీవల విడుదలైన ఫలితాలలో అత్యుత్తమ మార్కులు సాధించి జవహర్ నవోదయ విద్యాలయానికి ఎంపికైంది.ప్రస్తుతం వేల్పుల హరిణి వెంకటేశ్వరపురంలోని ఎంపిపి పాఠశాల నందు చదువుతోంది.ఈ సందర్భంగా హరిణి తల్లిదండ్రులు మాట్లాడుతూ మా కుమార్తె చిన్నతనం నుండి చదువుపై ఎంతో మక్కువ కలిగి ఉండేదన్నారు.తమ కుమార్తె ఆసక్తిని చూసి జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష దరఖాస్తు చేయించామని, అనంతరం శ్రీ వాణిశ్రీ కోచింగ్ సెంటర్ నందు శిక్షణ తీసుకుని,ఎంతో పట్టుదలతో చదివి ప్రవేశ పరీక్షల్లో ప్రతిభ చూపి జవహర్ నవోదయకు ఎంపిక కావడం గర్వంగా ఉందన్నారు.ఇందుకు సహకరించిన పాఠశాల ఉపాధ్యాయులు,కోచింగ్ సెంటర్ ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియ జేస్తున్నామన్నారు.ఇందులో భాగంగా జవహర్ నవోదయకు ఎంపికైన వేల్పుల హరిణిని పలువురు ప్రశంసిస్తూ భవిష్యత్తులో మరిన్ని ర్యాంకులు సాధించి మదనపల్లి పట్టణానికి మంచిపేరుతీసుకురావాలని ఆకాంక్షించారు.

# గారాలమడుగు,పుత్తనవారి పల్లిలో రీ సర్వే

**పుల్లంపేట, మేజర్ న్యూస్ :** రి-సర్వేలో భాగంగా సెకండ్ ఫేస్ యందు పుల్లంపేట మండలము నందు గారాల మడుగు పుత్తనవారిపల్లి గ్రామములు ఎంపిక అయ్యాయి. అందులో భాగంగా సదరు గ్రామము నందు గల రైతు లు అందరు రెవిన్యూ సర్వే అధికారులకు సహకరించి మీ యొక్క భూములు కొలతలు వేయించుకొని, భూ సమస్యలు పరిష్కరించు కొనవలసినదిగా అధికారులు కోరారు. 27వ తేదిన ఉదయము పది గంటలకు గారాల మడుగు పంచాయతి కార్యాలయము నందు రి-సర్వే గ్రామ సభ నిర్వహించబడును అని గ్రామ ప్రజలు హాజారు కావలెనని అధికారులు కోరడమైనది. అలాగే 28వ తేదిన ఉదయము పది గంటలకు పుత్తనవారిపల్లి పంచాయతి కార్యాలయము నందు రి-సర్వే గ్రామ సభ నిర్వహించబడును అని తెలియజేయడమైనది మరియు సదరు గ్రామ ప్రజలు హాజరు కావలెనని కోరడమైనది.

# క్షేత్ర పర్యటనతో మామిడి తోటల సస్యరక్షణపై అవగాహన



**రైల్వేకోడూరు ,మేజర్న్యూస్ :** రైల్వే కోడూరు నియోజకవర్గంలోనీ కోడూరు ,పెనగలూరు మండలాల్లోని మామిడి తోటలను డాక్టర్ వైయస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం అనంతరాజుపేట కళాశాల కీటక విభాగం శాస్త్రవేత్త డాక్టర్ శారద , రాజంపేట కోడూరు ఉద్యాన అధికారులతో కలిసి పెనగలూరు మండలంలోని కొండూరు, ఈటిమార్పురం, సిద్ధవరం రైతు సేవ కేంద్రాలలోమరియు రైల్వే కోడూరు మండలంలోని సెట్టిగుంట,చెయ్యవరం, మరవారిపల్లె రైతు సేవా కేంద్రాలు క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులకు పురుగులు, తెగుళ్ల సస్యరక్షణపై అవగాహన కల్పించడం జరిగింది.ప్రస్తుతం మామిడిలో నల్ల తామర పురుగులు, తేనె మంచు పురుగు ఉధృతి ఉన్నట్టు గమనించడం జరిగిందని డాక్టర్ శారద తెలిపారు. కావున మామిడి రైతులు తామర పురుల నివారణకు నీలిరంగు జిగురు అట్టలను ప్రతి చెట్టుకు అమర్చుకోవాల్సిందిగా రైతులకు సూచించారు. అలాగే తామర పురుగుల నివారణకు ఫిప్రోనిల్ 2 మి.లి లేదా స్పైనోసాడ్ 0.4 మి.లి లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాల్సిందిగా తెలియజేశారు. తోటలలో పూత, పిందె రాలుటను నివారించుటకు ప్లానోఫిక్స్ 0.25 మి.లీ లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని తెలిపారు. ప్రతి పిచికారిలో స్టికింగ్ ఏజెంట్ తప్పనిసరిగా వాడాల్సిందిగా రైతులకు తెలియజేశారు.రైతులు ఎటువంటి సింథటిక్ పైరత్రాయిడ్స్ మందులు వాడకాన్ని మామిడిలో చేపట్టకూడదని తెలిపారు.పూమొగ్గ దశలో తేనెమంచు పురుగు,పక్షి కన్ను తెగులు మరియు బూడిద తెగులు ఆశించే అవకాశం అధికంగా ఉన్నందున మొదటి పిచికారీ మోనోక్రోటోఫాస్ 1.6 మి.లిం కార్బెండిజమ్ 1గ్రాములు ం వేప నూనె (1500 పి.పి.ఎం) 2 మి.లి జిగురు మందు 0.5 మి.లి (లేదా) క్లోరి ఫైరిఫాస్ 50 ఈ సి 2 మ్యాం కోజెబ్ 2 గ్రాములుం వేప నూనె 1500 పి పి ఎం 2 మిల్లి లీటర్ నీటికి కలిపి చెట్టు కాండము,కొమ్మలు, ఆకులు బాగా తడుచేలా మందులను పిచికారి చెయ్యాలి అని తెలిపారు. అలాగే రొండవ పిచికారీ పచ్చి పూత దశలో తెనేమంచుపురుగులు, బూడిద తెగులు ఆశించకుండా బుప్రోపుజన్ 25 శాతం ఎస్సీ ఎ, 1.5 మి.లి ంహెక్సాకోనజోలు 2 మి.లింబోరాన్ 1 గ్రాములు ంఅజా డైరెక్షన్ డైరెక్షన్ పిపిఎం 1 మిల్లి లీటర్ నీటికి కలిపి పిచికారి చెయ్యాలి అని తెలిపారు.తెల్ల పూత దశలో ఉన్నప్పుడు ఎటువంటి మందులు పిచికారి చెయ్యకూడదు అని తెలిపారు.నల్లపూత దశలో తేనె మంచు పురుగు, తామర పురుగులు మరియు ఆంత్రాక్నోస్ తెగులు నివారణకు బుప్రోపూజిన్ 20 ంఅసిపేట్ 50 1గ్రాము లేదా పైమెట్రోజన్ 0.6గ్రాములు ం సాఫ్ 2 గ్రాములు లేదా థయోఫినైట్ మిథైల్ 1 గ్రాము లీటర్ నీటికి కలిపి పిచికారి చెయ్యాలి అని తెలిపారు.అలాగే కాయలు బాదము గింజ సైజులో ఉన్నప్పుడు నీటి వసతి ఉన్న తోటల్లో చెట్టుకు ఒక కిలో యూరియా, 750 గ్రాములు పొటాష్ చొప్పున భూమిలో వేసుకోని నీరు ఇవ్వాలి అని తెలిపారు.మామిడి కాయ గోలి దశ నుండి నిమ్మకాయ దశ వరకు ఉన్న తోటల్లో తామర పురుగు మరియు తొడిమ కుళ్ళు తెగులు ఆశించే అవకాశం ఉంది.కాయ దశలో పండు ఈగ నివారణకు ఎకరాకు ఆరు చొప్పున పండుఈగ ఎరలను రైతులు సామూహికంగా ఏర్పాటు చేసుకోవాలి. అలాగే ఫ్రుట్ కవర్స్ వినియోగించడం వల్ల మంచి నాణ్యతతో కూడిన పండ్లను ఎగుమతి చేసుకుని అధిక లాభాలను పొందే అవకాశం ఉంటుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజంపేట ఉద్యాన అధికారి జి.సురేష్ బాబు, రైల్వే కోడూరు ఉద్యాన అధికారు వెంకట భాస్కర్ రైతు సేవ కేంద్ర సిబ్బంది మరియు మామిడి రైతులు పాల్గొన్నారు.

# పంచాయతీలకు నష్టం కలిగించే వేలం పాటలు మానుకోవాలి

### సీపీఐ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టి.ఎల్ వెంకటేష్




**పీలేరు మేజర్న్యూస్ :** పీలేరు పంచాయతీలో ప్రతి ఏడాది జరుగుతున్నటువంటి సంత వేలంపాటలో ఏకపక్షంగా సిండికేట్ లుగా మారి వేలంపాట పాడి పంచాయతీకి లక్షల్లో నష్టం కలిగించే విధంగా వేలం పాట వద్దని సీపీఐ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టి.ఎల్ వెంకటేష్ బుధవారం డిమాండ్ చేశారు.వ్యక్తుల ప్రయోజనాలకు అనుగుణంగా వేలం పాటలు పాడే విదానాలు అధికారులు మానుకోవాలని కోరారు.పెద్ద దళారి చోట మోట దళాలను రెడీ చేసుకుని తనకు అడ్డు ఎవరు రాకుండా ఏకచత్రాధిపత్యం వ్యవహరిస్తూ అధికారులను ప్రలోభాలకు లోన్ చేస్తూ పంచాయతీ అభివృద్ధికి గండికొడుతూ లక్షల రూపాయలు రావలసిన ఆదాయ వనరులకు గండి కొడుతూ ఒక పెద్ద మేజర్ పంచాయతీ కి వేలంపాట ద్వారా రావలసిన పెద్ద మొత్తాన్ని తగ్గించి చూపిస్తూ పంచా యతీ నిబంధనలు పాటించకుండా పంచాయతీకి రావాల్సిన వేలం పాట నిధులు అరకురా చెల్లిస్తూ పై అధికారులు కూడా మామూలు ఇస్తూ వేలం పాట గుత్తేదారులు లక్షల ఘటిస్తూ ప్రజాభివృద్ధికి నిధులు వేచించడానికి తోడ్పడకుండా పంచాయతీ అభివృద్ధికి గండి కొడుతున్నారని ఈ వేలంపాటలో పాల్గొంటున్న గుత్తేదారులు సిండికేట్లుగా తయారయ్యి బయటవారిని రానీకుండా ఏకచత్రాధిపత్యంగా వ్యవహరిస్తూ సంతను పదుల సంవత్సరాల నుండి తన కబంధహస్తాలలో ఉంచుకొని అధికారులను అనధికారులను రాజకీయ నాయకులను మేనేజ్ చేసుకుంటూ ప్రజాధనానికి గండి కొడుతున్నారని ఈ గుత్తేదారులపై నిఘా ఉంచి ఏకపక్షంగా కాకుండా నిబంధనల ప్రకారం జరిగే విధంగా చూడాలని వేలంపాటలు ఎక్కువ మోతాదులో నిధులు పంచాయతీకి వచ్చే విధంగా చూడాలని వారి డిమాండ్ చేశారు లేని పక్షంలో వీటిపై గతం నుంచి జరిగిన అవకతవకలపై సమగ్రంగా సమాచారం తీసుకొని పోరాటాల నిర్వహిస్తామని ఇలాంటి సిండికేట్ లపై చర్యలు తీసుకోవడానికి పోరాటాల చేపడుతామని వారు తెలిపారు. ఇది ఇలా ఉండగా 20 నుంచి 25 లక్షల వరకు ఆదాయం వచ్చే పీలేరు పంచాయతీ వారు సంత ప్రాంగణంలో మంచినీటి సౌకర్యం, మరుగుదొడ్లు సౌకర్యం కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని చెప్పాలి. కూరగాయల సూచిక బోర్డును ఏర్పాటు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తుంది.

# ముస్లింలకు అండగా నిలిచిన ఏకైక నాయకుడు మాజీ సీఎం జగన్

– మదనపల్లి వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ స్పష్టం – విజయవాడలో నేడు జరిగే ఇఫ్తారు విందు ఏర్పాట్లు పరిశీలన



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** రంజాన్ మాసం సందర్భంగా వైసిపి ఆధ్వర్యంలో బుధవారం ముస్లింలకు ఇచ్చే ఇఫ్తార్ విందుకు ఘనంగా ఏర్పాట్లు చేయడం జరిగిందని మదనపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు. బుధవారం ఉదయమే విజయవాడ చేరుకున్న నిస్సార్ అహమ్మద్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పెద్దలు,ముస్లిం నాయకులతో కలిసి ఇఫ్తారు విందుకు ఏర్పాట్లు పరిశీలించారు.ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకొని నేడు (బుధవారం 26 న) విజయవాడలో ఎన్.ఏ.సీ కల్యాణ మండపం నందు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారని,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి పాల్గొంటారని తెలిపారు.పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్ష విరమించే సాయంత్ర సమయంలో ముస్లింలకు ఇచ్చే ఇఫ్తారు విందుకు ఎంతో ప్రాముఖ్యత వుందన్నారు. సిఎంగా జగన్మోహన్ రెడ్డి హయంలో ముస్లింలకు అన్నివిధాల అండగా ఉన్నారని కొనియాడారు.ముస్లింలకు పదవులు ఇవ్వటం దగ్గర నుంచి పథకాలు అమలు చేసే వరకు ఇచ్చిన హామీలు అన్ని నిలబెట్టుకున్నారన్నారు.ముస్లింలకు మంచి చేసిన దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి,ఆయన తరువాత వై.యస్.జగ న్మోహన్ రెడ్డి మాత్రమే నన్నారు.సాయంత్రం విజయవాడలో ఎన్.ఏ.సి కల్యాణ మండపంలో నిర్వహించే ఇఫ్తార్ విందుకు ముస్లిం మైనారిటీ పెద్దలు నాయకులు, అందరూ పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

# టిడిపి మైనార్టీ నాయకులు పఠాన్ ఖాదర్ ఖాన్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

– హాజరైన ఎమ్మెల్యే షాజహాన్ బాషా,శ్రీరామ్ చినబాబు




**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** టిడిపి మైనార్టీ నాయకుడు, సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు,తాజ్ హెూటల్ గ్రూప్స్ అధినేత పఠాన్ ఖాదర్ ఖాన్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్యారడైజ్ ఫంక్షన్ హాల్ నందు మంగళవారం రాత్రి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.ఈ విందుకు ఎమ్మెల్యే షాజహాన్ బాషా,తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు,ఎస్.ఏ.మస్తాన్,నియోజకవర్గం పరిశీలకులు గాజుల శివరాం ప్రతాప్ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవా కార్యక్రమాల్లో పఠాన్ ఖాదర్ ఖాన్ ముందు వరుసలో ఉంటారని కొనియాడారు.ప్రతి ఏడాది పెద్దఎత్తున ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్నారన్నారు. తనసొంత నిధులతో పార్టీ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్నారని కితాబునిచ్చారు.అనంతరం పఠాన్ ఖాదర్ ఖాన్ మాట్లాడుతూ రంజాన్ మాసం ఎంతో పవిత్రమైందని,ప్రతి రోజు ఉపవాసం అనంతరం ఇచ్చే ఇఫ్తార్ విందులో పాల్గొంటే ఎంతో పుణ్యం లభిస్తుందన్నారు.అల్లా ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.అనంతరం వేలాదిమందికి ఇఫ్తార్ విందు భోజనం వడ్డించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు పట్టణంలోని ప్రముఖులు పాల్గొన్నారు

# మిట్స్ కళాశాల ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో అంగళ్లు జామియా మసీదులో బుధవారం ముస్లిం సోదరులకు పెద్దఎత్తున ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసం ఎంతో పవిత్రమైందని, ప్రతిరోజు ఉపవాసం ముగించుకున్న అనంతరం ఇఫ్తార్ విందులు ఇవ్వడం ఆనవాయితీ అన్నారు.ఈ ఇఫ్తార్ విందులో పాల్గొంటే ఎంతో పుణ్యం లభిస్తుందన్నారు.సాయంత్రం 7 గంటలకు ప్రార్ధనలు ముగించిన అనంతరం సుమారు 1000 మంది ముస్లిం సోదరులు ఈ విందులో పాల్గొన్నట్లు ఆయన అన్నారు.కరస్పాండెంట్ ఎన్.విజయ్ భాస్కర్ చౌదరి ఆదేశాల మేరకు ప్రతి ఏడాది కళాశాల తరపున ఇఫ్తార్ విందు ఇవ్వడం ఆనవాయితీ అన్నారు.ఈ కార్యక్రమంలో రియాజ్, శ్రీనివాస్,మహేష్,షరియాజ్,జబ్బార్ తదితరులు పాల్గొన్నారు.



# వారపు సంత వేలం ద్వారా పెరిగిన ఆదాయం



**తంబళ్లపల్లె మార్చి 26 మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండలం కోసువారిపల్లి పంచాయతీ వారపు సంత వేలం పాటలు ద్వారా పంచాయతీ ఆదాయం పెరిగినట్లు సర్పంచ్ విజయలక్ష్మి, కార్యదర్శి శ్రీనివాసరావులు తెలిపారు. బుధవారం సచివాలయంలో కోసువారిపల్లె వారపు సంత వేలం పాటలు నిర్వహించారు. ఈ వేలం పాటలలో వారపు సంత గేటు వసూలు పై రూ 90 వేలు కాసింసాబ్ దక్కించుకున్నాడు. బయమ్మచెరువు చేపల చెరువు వేలంపాట అనివార్య కారణాల వల్ల వాయిదా వేశారు. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ వేలం పాటల ద్వారా సమకూరిన నిధులతో గ్రామంలో వీధిలైట్లు, పారిశుధ్యం, తాగునీరు, మౌలిక సదుపాయాలు కల్పనకు ఖర్చు చేయనున్నట్లు విలేకరులకు తెలిపారు. ఈ వేలం పాటలలో మాజీ సర్పంచ్ బేరి శ్రీనివాసులు, రఘునాథ్, శంకర్ రెడ్డి. బయమ్మచెరువు చైర్మన్ ఆదిరెడ్డి, కోళ్ల ఫారం శ్రీనివాస్ రెడ్డి, జయరామిరెడ్డి,గ్రామ పెద్దలు, సచివాలయ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# నేడే రైల్వే కోడూరులో శ్రీ గంగమ్మ తల్లికి పొంగుబాలు

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణంలోని ప్రధాన రహదారి వద్దనున్న శ్రీ గంగమ్మ తల్లికి భక్తి శ్రద్ధలతో పొంగుబాలును నిర్వహిస్తున్నారు. కోడూరులోని ఆలయ కమిటీ వారు తెలిపారు.ఈ కార్యక్రమానికి మండలంలోని భక్తులు కోసం అన్ని ఏర్పాట్లును చేస్తున్నామని అన్నారు.వచ్చిన భక్తులుకు అసౌకర్యాలు కలగకుండా పూర్తిస్థాయిలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసామని తెలిపారు.



# కొత్త మాధవరంలో చలివేంద్రం ప్రారంభం

**ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్:** ఒంటిమిట్ట మండలంలోనికొత్త మాధవరం మాజీ ఎం పీ టీసీ ఒంటిమిట్ట మండలం మాజీ వైస్ ఎం పీ పీ నామాల వెంకటయ్య తల్లిదండ్రుల కీ,, శే,, నామాల నారాయణ నామాల గంగమ్మ జ్ఞాపకార్థం కొత్త మాధవరం బస్టాండ్ దగ్గర చలివేంద్ర ఏర్పాటు చేసి బుధవారం2-30 నిమిషములకు నామాల వెంకటసుబ్బయ్య చేతులు మీదుగా రిబ్బన్ కట్ చేసి అక్కడ ఉన్నటువంటి వాళ్ళు మంచినీళ్లు ఇవ్వడం జరిగినది అలాగే కొత్త మాధవరం సచివాలయం దగ్గర మరొక చలివేంద్రం ఏర్పాటు చేసి3-00 గంటలకు పంచాయతీ కార్యదర్శి గారు నాగ సుబ్బారెడ్డి చేతుల మీదుగారిబ్బన్ కట్ చేసి మంచినీళ్లు ఇవ్వడం జరిగినది ఇక్కడ పాల్గొన్నవారు నామాల వెంకటయ్య నామాల వెంకటసుబ్బయ్య ఆలూరి నర్సింహులు ఆలూరి వెంకటసుబ్బయ్య కొత్త మాధవరం గ్రామపంచాయతీ కార్యదర్శి నాగ సుబ్బారెడ్డిఎల్లయ్యరాజా భీమిశెట్టి వెంకటయ్య బిట్టా చంద్రశేఖర్ వాషింగ్ నటరాజ్ సోమవెంకటరమణతదితరులు పాల్గొన్నారు..



# మదనపల్లె తెలుగుదేశం పార్టీలో కోవర్టులను ఏరివేస్తాం

- విసృతస్థాయి సమావేశంలో హెచ్చరించిన తెలుగు తమ్ముళ్లు



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** మదనపల్లి నియోజకవర్గ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం బుధవారం ఎమ్మెల్యే షాజహాన్ భాషా నివాసం వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా పాల్గొన్నారు. నిమ్మనపల్లి, రామ సముద్రం, మదనపల్లి మండలాల నుండి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఏర్పాటై తొమ్మిది నెలలు కావస్తున్న నేపథ్యంలో కార్యకర్తల కోసం చేపట్టిన కార్యక్రమాలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్ బాబులు కార్యకర్తల సంక్షేమం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం ఎన్నో బృహత్తర కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని సమీక్ష సమావేశంలో కార్యకర్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు గడుస్తున్నా ఇంకా రాష్ట్రవ్యాప్తంగా వైసిపి దాడులకు పాల్పడడం శోచనీయ మన్నారు. మదనపల్లి నియోజకవర్గంలో కొందరు పార్టీలో కోవర్టుగా పనిచేస్తున్నారని అట్టి వారిని వదిలిపెట్టే ప్రసక్తి లేదని హెచ్చరిం చారు. ఎమ్మెల్యే షాజహాన్ బాషా సారథ్యంలో నియోజక వర్గంలో అభివృద్ధితో పాటు సంక్షేమం తీసుకొచ్చి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటారని సూచిం చారు. ఈ కార్యక్రమంలో టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెండ్ల విద్యాసాగర్,మోడెం సిద్ధప్ప,ఆర్. నీలకంఠ,ఆర్జే వెంకటేష్, నిమ్మనపల్లి మాజీ ఎంపీపీ రెడ్డెప్ప రెడ్డి,మేష రామకృష్ణ,పార్టీ అధ్యక్షుడు కోట రమణ, రామసముద్రం మండల నాయకులు తిప్పన్న,డాన్స్ రెడ్డెప్ప, పోతబోలు సుధాకర్,శ్రీనివాసులు నాయుడు, చంద్రశేఖర్ నాయుడు,సోమశేఖర్ నాయుడు,జెసిబి వేణు, నాగయ్య,ఆర్.ఎస్ షంషీర్,రాటకొండ మధుబాబు,యర్రబెల్లి వెంకటరమణారెడ్డి,బాలు స్వామి, నాగమణి, విజయమ్మ, హసీనా, పెద్దసంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెట్టు శ్రీపాలేటి గంగమ్మ ఆలయానికి పూజారి రమణ సహకారం

- రూ.50,116 వేలు విరాళం అందజేత



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** కురబలకోట మండలం,తెట్టు గ్రామం, పూజారివారిపల్లెకి చెందిన పూజారి రమణ ఆయన భార్య పూజారి వెంకటలక్ష్మి జ్ఞాపకార్థం,తెట్టు శ్రీపాలేటి గంగమ్మ తల్లి దేవస్థాన వంటశాల నిర్మాణము కొరకు బుధవారం ఆలయ ధర్మకర్త పూజారి అంజికి 50,116 రూపా యలు విరాళం అంద జేశారు. వంటశాల అమ్మవారి భక్తులందరికీ ఉపయోగపడేలా నిర్మించాలని కోరడం జరిగింది. ఈ సంద ర్భంగా పూజారి అంజి మాట్లా డుతూ ఈ వంటశాల నందు భక్తాదులందరూ వారి కావలసిన వంటకాలు తయారు చేసుకుని, భోజనశాల నందు వారి బంధువులందరికీ భోజనాలు పెట్టేటందుకు భోజనశాల ఏర్పాటు చేయడం జరుగుతుంద న్నారు. అదేవిధంగా ఆలయ అభివృద్ధికి దాతల సహ కారం మరువలేనిదన్నారు. పూజారి రమణ, కుమారుడు పూజారి పవన్, కూతురు పూజారి అశ్విని కుటుంబానికి అమ్మవారి కృపాకటా క్షములుఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు.

# స్వాస్థ్య హాస్పిటల్స్‌లో అందుబాటులోకి అత్యాధునిక వైద్యపరికరాలు

- 64-స్లైస్ టోటల్ బాడీ సీటి స్కానర్ ప్రారంభం - సత్సంగ్ ఫౌండేషన్ వ్యవస్థా పకులు పద్మభూషణ్ శ్రీఎం






**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** ప్రజల ఆరోగ్య సంరక్షణను మరింత మెరుగుపరిచే లక్ష్యంతో స్వాస్థ్య హాస్పిటల్స్ ఆధునిక వైద్య సేవలను మరింతగా విస్తరించిందని సత్సంగ్ ఫౌండేషన్ వ్యవస్థాప కులు పద్మభూషణ్ శ్రీ ఎం తెలిపారు. బుధవారం 64-స్లైస్ టోటల్ బాడీ సీటి స్కానర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా పద్మభూషణ్ ముంతాజ్ అలీ (శ్రీఎం) మాట్లాడుతూ కోవిడ్-19 సమయంలో ప్రారంభమైన ఈ హాస్పిటల్, నాణ్యమైన వైద్య సేవలను అందిస్తూ ప్రజలకు ఆశాదీపంగా మారిందన్నారు. కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ చేతుల మీదుగా ప్రారంభమైన ఈ ఆసుపత్రి,గత రెండు సంవత్సరాలుగా ఔట్ పేషంట్,ఇన్ పేషంట్, అత్యవసర వైద్యం, లాబొరేటరీ, జనరల్ మెడిసిన్,జనరల్ సర్జరీ,గైనకాలజీ, డెంటల్, ఆర్థోపెడిక్స్,చిన్నపిల్లల విభాగం, ఫిజియో థెరపీ వంటి విభా గాల్లో విస్తృత వైద్య సేవలను అందిస్తోందన్నారు. అదనంగా ఆరోగ్య శిబి రాలు, అవగాహన కార్యక్ర మాలు నిర్వ హిస్తూ ప్రజలకు మెరుగైన ఆరోగ్య సహాయాన్ని అందిస్తోంది. స్వాస్థ్య హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ వెంకటరమణ మాట్లాడుతూ వైద్యసేవల్లో స్వాస్థ్య హాస్పిటల్ నూతన అభివృద్ధితో తన సేవలను మరింత విస్తరించి, అత్యాధునిక వైద్య పరి కరాలతో కొత్త విభాగాలను ప్రారం భించిం దన్నారు. ఇందులో భాగంగా 64 స్లైస్ టోటల్ బాడీ సీటి స్కానర్ అత్యాధునిక సేవలను అందు బాటులోకి వచ్చిందన్నారు. ముఖ్యంగా మాతృ శిశు వైద్య విభాగంలో గర్భిణీ స్త్రీల ఆరోగ్యాన్ని పర్యవేక్షించి,సురక్షిత ప్రసవానికి తోడ్పడే ప్రత్యేక విభాగం,చిన్నపిల్లల వైద్య విభాగం స్వాస్థ్య హాస్పిటల్స్ వైద్య సేవల ప్రగతికి నిదర్శనమన్నారు. మదనపల్లి ప్రజ లకు మెరుగైన వైద్య సేవలందించడంలో ముందం జలోనిలుస్తోందన్నారు. స్వాస్థ్య హాస్పిటల్స్‌కి విలువైన సాంకేతిక తను అందజేసిన దాతలు సత్సంగ్ ఫౌండేషన్ తరపున ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలోస్వాస్థ్యహాస్పిటల్ డాక్టర్ శోభ వెంకట్,వైద్యబృందంసిబ్బంది పాల్గొన్నారు.

# ఆస్తి పన్ను చెల్లింపు వడ్డీ పై 50 శాతం రాయితీ




**రాజంపేట రూరల్, మేజర్ న్యూస్ :** రాజంపేట పట్టణ పురపాలక సంఘం లో ఇంటి పన్ను, ఖాళీ స్థలం పన్ను పూర్తిగా చెల్లించిన వారికి వడ్డీ పై 50 శాతం రాయితీ అవకాశం కల్పిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసిందని రాజంపేట మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ ఈశ్వర్ రెడ్డి బుధవారం ప్రకటన విడుదల చేశారు. ఆస్తి పన్ను చెల్లింపు దారులకు 50 శాతం రాయితీ కల్పిస్తూ జి ఓ ఎం ఎస్ 46 నెంబరు ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని కావున చెల్లింపు దారులు మీ దగ్గరలోని మీ సేవ కేంద్రం గానీ, వార్డు సచివాలయం కానీ, మున్సిపల్ కార్యాలయం లో ఏర్పాటుచేసిన ప్రత్యేక కౌంటర్ నందు గాని, లేదా ఆన్లైన్ ద్వారా గాని ఈ నెల 31వ తేదీ లోగా పన్ను మొత్తం పూర్తిగా చెల్లించి వడ్డీ పై రాయితీ అవకాశం సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆస్తి పన్ను చెల్లింపుదారుల సౌకర్యార్థం ప్రభుత్వ సెలవు దినములలో కూడా వార్డు సచివాలయం మున్సిపల్ ఆఫీసు నందు పన్నులు కట్టించుకోవడం జరుగుతున్నారు.

# టీడీపీ పాలనలో పేద ప్రజలకు నాయ్యం

టీడీపీ ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్రారెడ్డి



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు టీడీపీ కార్యలయంలో బుధవారం మన రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయడు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ ప్రజా రెవెన్యూ సమస్యలపై నిర్వహించబడ్డ గ్రీవెన్స్ సమావేశ కార్యక్రమంలో తంబళ్లపల్లి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి మరియు ఆరు మండలాల ఎమ్మార్వోలు , ఆర్ ఐ లు మరియు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రజలు గత ప్రభుత్వంలో భూమి కబ్జాలకు గురైన వారు మరియు వారి వారి భూములకు సంబంధించి ఎదుర్కొంటున్న సమస్యల అర్జీల వినతి పత్రాన్ని ప్రజలు దాసరిపల్లి జయచంద్రారెడ్డికి ప్రభుత్వ అధికారులకు సమర్పించుకోవడం జరిగింది. ప్రజలు తమ సమస్యలను నేరుగా నియోజకవర్గ ఇన్చార్జ్ దృష్టికి తీసుకుని వెళ్లడం మరియు వాటి పరిష్కారానికి వెంటనే స్పందించడం ఎంతో సంతోషకరంగా ఉందని ప్రజలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తంబళ్లపల్లి నియోజకవర్గ సమన్వయకర్త సీడ్ మల్లికార్జున నాయుడు నియోజకవర్గంలోని ఆరు మండలాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# మండల ప్రగతిపై ఎంపీడీవో వరప్రసాద్ సమీక్ష సమావేశం

**పుల్లంపేట, మేజర్‌న్యూస్ :** పుల్లంపేట మండల హౌసింగ్ ప్రోగ్రెస్ పై పంచాయతీ సెక్రటరీలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ అందరూ కలిసి హౌసింగ్ లబ్ధిదారులను మోటివేషన్ చేసి మనకిచ్చిన టార్గెట్ ను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారనిమనమందరం కలిసి సమిష్టిగా ప్రయత్నం చేస్తే లక్ష్యాన్ని చేరుకుంటామని ఎంపీడీవో వరప్రసాద్ తెలియపరిచారు. హౌసింగ్ ఏ ఈ విజయ్ కుమార్ మాట్లాడుతూ కొత్తగా అర్జీ పెట్టుకున్న గృహ నిర్మాణాలకు లబ్ధిదారులు తమ యొక్క కుల ధ్రువీకరణ, ఆదాయ ధ్రువీకరణ పత్రము, ఇంటి యొక్కపొజిషన్‌సర్టిఫికెట్‌తప్పనిసరిగా అందరూఇవ్వవలసిందిగాసూచించారు. లబ్ధిదారులందరికీ తెలియపరచి గృహం మంజూరు కావాల్సినవన్నీత్వరగాఇవ్వాల్సిందిగా ఇంజనీరింగ్అసిస్టెంట్స్‌కుతెలియపరిచారు. కార్యక్రమంలోఏవోశ్రీధర్‌రెడ్డి,ఇంజనీరింగ్ అసిస్టెంట్‌పంచాయతీకార్యదర్శులు పాల్గొన్నారు.

